సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com

# ఆదిలాబాద్ సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

సోమవారం 14 ఏప్రిల్ 2025 పేజీలు 04

★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్



ఈ నెల 14న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనకు

## పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క పర్యటనకు సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ నెల 14న డా. బి. ఆర్.



అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన, ఇతర కార్యక్రమాలలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ & కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖామంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ & శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)లతో పాల్గొనడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులోని మహా ప్రస్థానం పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పేరుతో వసూళ్ల పర్వం?



**-ఇటిక్యాల పెద్ద చెరువు అన్యాక్రాంతం -ఎఫ్ టీ ఎల్, బఫర్ లలో ఆక్రమణలు -ఎన్ ఓ సీ ల కోసం ఎమ్మెల్యే పేరుతో వసూళ్లు? -మాజీ ఎమ్మెల్యే ఆరోపణలతో పట్టాదారుల్లో గుబులు -కలెక్టర్ ఆదేశించిన కదలని ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు**

2 లో

భాజాపా ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్

### 6 హాజరైన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్

మందమర్రి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండలంలోని వేంకటాపూర్ గ్రామంలో శనివారం గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని భాజాపా నాయకులు చేపట్టారు. మండల ప్రధాన కార్యదర్శి వంజరి వెంకటేష్ ఆధ్వర్యంలో



మండల అధ్యక్షులు గిర్నాటి జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పాల్గొని గ్రామంలో ర్యాలీగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించి పరిస్థితులపై ఆరా తీశారు. కార్యకర్తలతో కలిసి అంగన్వాడి పాఠశాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టి పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టి వారి సంక్షేమానికి, అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాభివృద్ధికి రహదారుల అభివృద్ధికి పెద్ద పీట వేసిందన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గావ్ చలో జిల్లా కో కన్వీనర్ సంజీవరావు, బీజేపీ మండల అధ్యక్షులు జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శివకృష్ణ, వంశీ గౌడ్, రంజిత్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, రవి కుమార్, రాజయ్య, మాజీ ఎంపిటిసి లచ్చన్న, రాజేష్ నాయక్, శ్రీను, లచ్చన్న, రాజేష్, దిలీప్, శేఖర్, శ్రీనివాస్, రాజయ్య, శ్యామ్, మారుతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో

## అణిచి వేస్తాం

**- రౌడీలు ప్రవర్తనలు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు..**
**- డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో రౌడీయిజానికి తావు లేదని, రౌడీలు రౌడీయిజం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నందు షేక్ సలీం సోషల్ మీడియాలో బైక్ పై నోట్లో కత్తి పెట్టుకొని ప్రదర్శనలు చేస్తూ వీడియోలు పోస్ట్ చేసిన కారణంగా కేసు నమోదు చేయబడిందని, నోట్లో కత్తులు పెట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, కత్తులతో ప్రజల వద్దల డబ్బులు వసూలు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రౌడీయిజాన్ని ప్రదర్శించిన షేక్ సలీం పై కేసు నమోదు చేశామని అతని వద్దనుండి చాకు స్వాధీనం చేసుకొని అతనిపై అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఇదివరకే ఏడు కేసులలో ముద్దాయిగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 2019 సంవత్సరంలో హత్య కేసు నందు, 2025 సంవత్సరం రూరల్ పోలీస్ స్టేషన్ నందు దొంగతనం కేసు, ఆమ్స్ యాక్టర్ నందు కేసులు నమోదు చేయబడి ఉన్నవని తెలియజేశారు. రౌడీయిజం పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రౌడీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఎలాంటి రౌడీయిజాన్ని నిర్వహించకుండా ఉండాలని తెలిపారు. లేనియెడల కటకటాల పాలు అవుతారని హెచ్చరించారు.

బహిరంగ సభను

## విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల పట్టణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క,పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటన లో భాగం గా నిర్వహించే బహిరంగ సభ ను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. ఆదివారం తన నివాసం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐబీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. అలాగే రాళ్ళవాగు పక్కన కరకట్ట నిర్మాణం కు శంఖుస్థాపన తో పాటు,పలు పథకాలకు శ్రీకారం చూడతారని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలిస్తారని చెప్పారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్ లో వాటర్ ట్యాంక్ , జగదాంబ సెంటర్,మెయిన్ రోడ్, అర్చన చౌరస్తా మీదుగా బహిరంగ సభ స్థలం వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. సభలో కొత్త పథకాలను మంత్రులు ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మండుటెండలో 40 వేల మంది అభిమానులు సభకు హాజరవుతారని తెలిపారు.క్రమ శిక్షణ కార్యకర్తలు పార్టీకి బలమన్నారు.85 శాతం మంది రైతులకు రుణమాఫీ జరిగిందని,సన్న బియ్యంకు బోనస్,ఉచిత బస్సుప్రయాణం, ఉచితంగా రెండు వందల యూనిట్ల విద్యుత్ , ఉచితంగా బియ్యం పంపిణీతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చుమన్నారు. గత టీఆరెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేయడం వల్ల ప్రస్తుత ప్రభుత్వం ఆర్ధికంగా సతమతమవుతుందన్నారు.డంప్ యార్డు సమస్యకు పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు.వేంపల్లి లో ఇండస్ట్రియల్ పార్కు కోసం బలవంతంగా భూములు లాక్కోవడం లేదని వివరించారు.మహాప్రస్థానం మంగళవారం నుంచి వినియోగంలోకి వస్తుందని నిరుపేదలకు ఉచితంగా అంత్యక్రియలు జరిగేందుకు వెసులుబాటు ఇస్తున్నామని తెలిపారు.అక్కడే డెత్ సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు. తాను చేసే అభివృద్ధి పథకాలను వక్రీకరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈసమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఎమెల్యే పేరుతో వసూళ్ళ పర్వం

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ భూములను కాపాడుతామంటూ ఓ వ్యక్తి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేరుతో భూ యజమానుల దగ్గర వసూళ్లకు తెరలేపాడు. వివరాల్లోకి వెళితే అతనో లోకల్ యూట్యూబ్ ఛానెల్ రిపోర్టర్. లక్షెట్టిపేట సర్కిల్ లో రిపోర్టర్స్ ను వినియోగించుకుంటూ పలు రకాల వ్యాపారాలు చేస్తూ జర్నలిజంను అడ్డం పెట్టుకుని పబ్బం గడిపే వింత జీవి. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో అతనిది ఆడిందే ఆట పాడిందే పాట. పట్టణంలోని ఇటిక్యాల పెద్ద చెరువును చెరపట్టడంలో ప్రధాన సూత్రదారి అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బఫర్ జోన్‌లో నిర్మాణాలు

ఇటిక్యాల పెద్ద చెరువు బఫర్ జోన్‌లో ఆ రిపోర్టర్ తనకు తానుగా వ్యాపారినంటూ తాత్కాలిక నిర్మాణాల పేరుతో ( రేకులు షెడ్) పలు దరఖాస్తులు చేసుకుని సినిమా థియేటర్ ను నిర్మించినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి సినిమా థియేటర్ ను నిర్మించినట్లు అప్పట్లోనే ఇటిక్యాల చెరువు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మత్స్యకారులు నిరసనలు, రాస్తోరోకో లు పెద్ద ఎత్తున చేశారు. సమస్య పరిష్కారానికి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం చివరకు కొందరు కోర్ట్ మెట్లు ఎక్కడం కూడా జరిగింది. అప్పటి ఉత్కూర్ గ్రామ పంచాయతీలోని కొందరు నాయకులను, అధికారులను మచ్చిక చేసుకుని రేకుల షెడ్ నిర్మాణం పేరుతో ఈ రిపోర్టర్ పలు అనుమతులు పొంది సినిమా థియేటర్ అనే శాశ్వత నిర్మాణంతో బఫర్ జోన్ ను ఆక్రమించినట్లు సమాచారం. ఇరిగేషన్ శాఖ నిబంధనల ప్రకారం బఫర్ జోన్ లో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదు కానీ ఇప్పటికే థియేటర్ లోని కొంత భాగం బఫర్ జోన్ పరిధిలో ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. అప్పటి కొందరు లంచదికారులు రిపోర్టర్ కు సహకరించడంతో ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ ల పరిధిలోకి తాను అసలే రాలేదని, అసలు పాత మ్యాప్ అనేదే లేదని రిపోర్టర్ అందరిని బుకాస్తున్నట్లు తెలుస్తోంది.

## మట్టిపోసి మాయ చేసిన రిపోర్టర్

అప్పటి కొందరు లంచగొండి అధికారుల సహకారంతో ముఖ్యంగా కోవిడ్ -19తో పాటు మొన్నటి వరకు చెరువులో వందల కొద్ది ట్రాక్టర్లతో మట్టి, మొరం నింపి ఎఫ్‌టీ ఎల్ లెవెల్‌లో మార్పులు వచ్చేలా చేసినట్లు ఈ రిపోర్టర్ పై ఆరోపణలున్నాయి. రాజకీయ పార్టీల నాయకులను,పలు విభాగాల ప్రభుత్వ ఉద్యోగులకు తక్కువ ధరకే ప్లాట్స్ అంటూ చెరువు ఆక్రమణలో అబద్దాలతో భాగస్వాములను చేసి,వారితో ప్లాట్స్ కొనుగోలు చేయించి సదరు రిపోర్టర్ మాత్రం ఒడ్డు మీద ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. వర్షాకాలంలో నిండు కుండలా ఉండే ఇటిక్యాల చెరువును మొరంతో నింపి థియేటర్ ను నిర్మించిన చిత్రాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. చుట్టూ నీటితో నిండిన ప్రాంతంలో థియేటర్ నిర్మాణం చేయడంతో పర్యావరణ సమస్యలతో జలచర జీవుల మనుగడకే ముప్పు వాటిల్లింది. అంతేకాకుండా వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా కురిసే వర్షాలకు థియేటర్ అకస్మాత్తుగా కుంగి కూలిపోతే ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరనే ప్రశ్నకు జవాబే లేదు.

## ఎన్ఓసీ కోసం ఎమ్మెల్యే పేరిట రూ.కోట్లలో వసూళ్లు?

మొన్నటి వరకు బీఆర్ఎస్‌కు అన్ని తానై నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తన తప్పులను కప్పిపుచ్చుకునే పథకంతో రిపోర్టర్ అడుగులు వేస్తున్నాడు. తన లోకల్ యూట్యూబ్ ఛానెల్ ద్వారా ప్రస్తుత ఎమ్మెల్యే ప్రోగ్రాంలను కవర్ చేపిస్తూ, ఎమ్మెల్యే సానుభూతిని పొందాలని ఆ రిపోర్టర్ విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.ముఖ్యంగా చెరువు పరిధిలోని ప్లాట్స్ యజమానుల నుంచి గుంటకు రూ. 50 వేల చొప్పున ఎమ్మెల్యేకు ముట్టజెప్పాలని సుమారు రూ.2 కోట్లు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు రూ. కోటి సన్నిహితుల ద్వారా తాను పంపించానని మరో కోటి కూడా ఇస్తాను అంటూ సదరు రిపోర్టర్ ఎమ్మెల్యే వ్యక్తిత్వంపై దుష్ప్రచారం చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అవినీతికి దూరంగా ఉండాలని చెరువు విషయంలో ఏది జరగాలో అదే జరుగుతుందని,కేవలం కొంతమంది స్వలాభం కోసం ప్రజలకు నష్టం చేసి తన ఓటు బ్యాంకును దూరం చేసుకునే పరిస్థితిని తెచ్చుకోకూడదని అనుచరుల దగ్గర ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఖరఖండిగా చెప్పినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, రిపోర్టర్ మాత్రం 'వస్తే ఎన్ ఓ సీ లేకపోతే ఎమ్మెల్యే పేరు బద్నామ్' కానీ నాకేం నష్టం, వసూల్ చేసిన డబ్బులను నన్ను తిరిగి అడిగేదేవరు? వెళ్లి ఎమ్మెల్యే ను అడుక్కోండి అని అంటాను అంటూ సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు సమాచారం. ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లోని భూములను కాపాడతాను అంటూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ముడుపులు ఇవ్వాలంటున్న రిపోర్టర్ వసూళ్ల పర్వంపై ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్ విషయంలో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ముడుపులు ముట్టాయని ప్రెస్ మీట్ లో ఆరోపించారు. గతంలోనే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఓ ప్రెస్ మీట్‌లో "చెరువు చెరువులాగే ఉండాలి,రోడ్డు రోడ్డులాగే ఉండాలనే"వ్యాఖ్యలు చేయడమే కాకుండా చెరువు ఆక్రమణలో తన స్వంత పార్టీ వారు ఉంటే కూడా సహించేది లేదని హెచ్చరించారు. నేడు ఎమ్మెల్యే మాటలు ఆచరణలో సాధ్యం అవుతాయా? లేదా? అనేది ఇటిక్యాల చెరువు పాత మ్యాప్ ప్రకారం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్‌లు గుర్తిస్తేనే అర్థం అవుతుందని ప్రజలు అనుకుంటున్నారు.



**కలెక్టర్లు మారిన పరిష్కారం కావడం లేదు - మేడి నారాయణ, మత్స్య సహకార సంఘం నాయకులు,**

లక్షెట్టిపేట ఎన్నో ఏండ్ల నుంచి ఇటిక్యాల చెరువు అన్యాక్రాంతం అవుతుందని అధికారులకు, పాలకులకు వినతి పత్రాలు ఇస్తున్నాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. సుమారు 500 కుటుంబాలు చెరువును నమ్ముకుని జీవిస్తున్నాం. కలెక్టర్ కర్ణన్ నుంచి ఇప్పటి వరకు ముగ్గురు కలెక్టర్ లు మారిన ఎఫ్ టీ ఎల్ సమస్య పరిష్కారం కావడం లేదు.

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

గతంలోనే ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించినప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయ లోపం చెరువు ఆక్రమణ దారులకు వరంగా మారుతోంది. కలెక్టర్ ఆదేశాలతో గతేడాది సెప్టెంబర్ 21 న ఎఫ్ టీ ఎల్ పరిధిలోని 39 మంది పట్టాదారులకు పలు సర్వే నంబర్స్ కు సంబంధించి ఇరిగేషన్ శాఖ నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంది. ఎఫ్‌టీఎల్ హద్దులు ఏర్పాటు చేయకుండా చెరువు సుందరీకరణ పనులు చేస్తే భవిష్యత్‌లో మరిన్ని తప్పిదాలకు ఆజ్యం పోసినట్లు అవుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక రిపోర్టర్ తన స్వలాభం కోసం చేసిన పాపాలు నేడు ప్లాట్స్ కొనుగోలు చేసిన యజమానులందరి మెడకు చుట్టుకున్నాయనేది నిర్వివాదాంశం.ఇదిలా ఉండగా, గతంలో ఓ ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన పేరుతో ఎలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని ప్రజలకు నష్టం చేసే ఏ ఇతర పనులు చేసినా ఊరుకునేది లేదని బహాటంగా హెచ్చరించడం కొసమెరుపు.



**ఎమ్మెల్యే గారు న్యాయం చేయాలి - సప్ప రవి, చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్**

గత తొమ్మిది ఏండ్లుగా చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరపడుతున్నారు. ఇటీవల కొందరు ఎఫ్‌టీఎల్,బఫర్ భూములను కాపాడుతామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎమ్మెల్యే గారు చెరువును రక్షించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

# గుట్ట లెక్కి.. గూడేల్లోకెళ్లి ఆదివాసీల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగిస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడు

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

సెలవులు వస్తే హాయిగా కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో విహారయాత్రలంటూ తిరిగే ఈ రోజుల్లో పరుల కోసం పాటుపడని




నరుని బ్రతుకు దేనికని మూగనేలకు నిరందివ్వని వాగుపరుగు ఎందుకని అనుకున్నది మారుమూల ఆదివాసి జిల్లామైన కుమురంభీం జిల్లాలోని కాగజ్నగర్ మండలంలోని ముండల పరిషత్ ప్రాథమిక



పాఠశాలతో పనిచేస్తున్న సుందిళ్ళ రమేష్.గుట్టలెక్కి కూడితో వెళ్ళి ఆదివాస ప్రజల జీవితాల్లో వేసవి సెలవు దినాల్లో తన సొంత ఖర్చులతో మైక్, ప్లెక్స్ లు రాయడానికి పలకలు కొనుక్కొని కాజిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే అనుమతి తీసుకొని దట్టమైన అడవుల్లో గుట్టలెక్కి కనీస సౌకర్యాలు లేని ఆదివాసి గిరిజన గ్రామాలతో కాలినడకన గ్రామ గ్రామాన తిరిగి ఆదివాసి గిరిజన నిరక్షరాస్యులైన ప్రజలను చైతన్యం చేస్తున్నాడు సుందిళ్ళ' రమేష్ అనే ఉపాధ్యాయుడు.చదువుకోక పోవడం మూలంగనే ఆదివాసి గిరిజన ప్రజల జీవితాలు అందాకారమయంగా ఉన్నాయని వారికి అక్షరజ్ఞానంతో పాటు చదువు మొక్క ప్రాముఖ్యతను



తెలియజేస్తూ, బాల్య విహ విహాలు. చేయకూడదని, బడిఈడు పిల్లలను బాల కార్మికులు గా చేయవద్దని, వయసు పెరిగే కొద్ది మద్యం, మత్తు, పదార్థాలకు అలవాటు పడుడకూడదని. సూచిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి జాగ్రత్తలు తీసుకోవాలని, 18. సం, నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకొని సచ్చీలురకు ఓటు వేయాలని వన్య ప్రాణులను కాపాడాలనీ, తెలుపుతూ మూఢ నమ్మకాలును నమ్మవద్దని, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు రావని, ఈ ప్రజలంతా కుటుంలు . నియంత్రరా తప్పకుండా పాటించాలని అలాగే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు లు చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కోరారు స్వయానా, రచయిత, గాయకుడు జానపద నృత్యకారుడు కంజర ఉప్ప వాయించడంతో దిట్ట అయిన సుందిల్ల రమేష్ తన కళానై పుణ్యంతో మాట పాట కంజర ద్వారా ఆదివాసి గిరిజన్ మండలమైన,తిర్యాని మండలంలోని మారుమూల గ్రామరి పంచాయతి అయిన గుండాలలో వివిధ గుడాల ప్రజలను సమీకరించి భారీ బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్ గ్రామ పటేల్ మర్సుకోల రామ్, సి ఆర్ టి లు మర్సుకోల అశోక్, కొమురవెల్లి శంకర్, కోవా మోతిరం పంచాయతీ కార్యదర్శి రాధా కిషన్ ఆయా గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే చెట్టు కు రెండు రకాల పువ్వులు

**కడెం,ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండల కేంద్రానికి చెందిన దశిగౌడ్ నివాసంలో ఓ మందర చెట్టు రెండు రంగులతో కూడిన వింత మందార పువ్వు పూసింది. మాములుగా మందార పులు వివిధ రంగులలో పూయడం సహజమే అయినప్పటికీ గంధం రంగు పుల మందార చెట్టు మామూలుగా గంధం రంగు మందార పూలు పూసేది అయితే



ఈసారి ఎరుపు, గంధం రెండు రంగులు కలిపి ఒకే మందార పువ్వుగా వేయడంతో వారి కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు. పలువురు స్థానికులు ఆ వింత మందార పువ్వు ను చూసి అవాక్కయ్యారు. ఈ గంధం రంగు పూల మందార చెట్టు ఇలా రెండు రంగులతో పువ్వు పూయడం మొదటిసారేనని పూలచెట్టు యజమాని తెలిపారు.

### అంబేద్కర్ ఆలోచనలే

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు స్ఫూర్తి

**గుడిహత్నూర్ ఏప్రిల్ 13 మేజర్ సూర్య న్యూస్**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆదివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ , విగ్రహ శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేంద్రే శివాజీ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్త రాజ్యాంగం యొక్క విధి విధానాలను అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేసింది.ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ్, మాజీ మండల అధ్యక్షులు జాడి సుభాష్,ప్రధాన కార్యదర్శి సంబాజి చాటే, సీనియర్ నాయకులు వాగ్మారే శైలేందర్,వైజానాథ్ కేంద్రే, విట్టల్ తిడికే, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అ "పూర్వ" సమ్మేళనం

**నస్పూర్, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియాలోని, సాందీపని హై స్కూల్ విద్యాలయం 2008బి 2009, పదవ తరగతి బ్యాచ్ కు చెందిన, పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం పట్టణ కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో నిర్వహించినారు. గురువులను శాలువాలతో సత్కరించి,




మెమొంటోలను అందించారు. మిత్రులందరు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ,తమ చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకొని, ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్ర పాణి, ఉపాధ్యాయులు,వెంకటేష్ సమ్మయ్య ఫకృద్దీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి సన్మానం

**లక్ష్మణ చందా, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్.**

లక్ష్మణ చందా మండలానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు




స్వీకరించిన మాలిక్ రెహ్మాన్ ని మండల పాత్రికేయులు కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఎస్ఐ ని కలిసిన వారిలో ఈర్ల ముత్యం, ఎన్.రంజిత్ రెడ్డి, రమేష్ ఉన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**లక్ష్మణ చందా, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని వడ్యాల్ గ్రామ శివారులో గల సరస్వతి కెనాల్‌లో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది.మృతుని యొక్క వయసు అందాజా 30 నుండి 35 సంవత్సరాల వరకు ఉండి ఎత్తు ఐదు ఫీట్లు కలడు.మృతునిపై ఆరెంజ్ కలర్ టీ షర్ట్ బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి చేతిపై (ఏ) అక్షరం పచ్చబొట్టు కలిగిఉన్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాలిక్ రెహమాన్ తెలిపారు.

### అదిలాబాద్ రైల్వే స్టేషన్

## అభివృద్ధికి కృషి చేయండి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ ను రైల్వే డిఆర్ఎం ప్రదీప్ కాంబ్లే శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ సభ్యులు ఉస్కాం రఘుపతి, గణేష్ పాటిల్ బోసారే శాలువతో సత్కరించారు.అనంతరం పెండింగ్ ప్రాజెక్టులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ఎంపీ,ఎమ్మెల్యేతో రైల్వే సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. అదనపు రైళ్లు పొడిగించడం పెండింగ్ లో ఉన్న పిట్ లైన్, రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే కృషితో రైల్వే శాఖ తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. రైల్వే ఫిట్ లైన్ పనులు కొనసాగుతున్నాయని రెండు మూడు నెలలు పూర్తి అవుతాయని ఎంపీ నగేష్ తెలిపారు. రైల్వే డబల్ లైన్ సర్వే కోసం రైల్వే



బోర్డు ఆర్డర్ ఇచ్చిందన్నారు. ప్రధానంగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిఆర్ఎమ్ కోరినట్లు ఎమ్మెల్యే పాయల శంకర్ తెలిపారు. అదిలాబాద్ జిల్లా నుండి కొత్త రైలులను ప్రారంభించాలని అన్నారు. రైల్వే కు సంబంధించిన సమస్యలు సాధ్యమైనంత తొందరగా కొలిక్కి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి

## క్రీడలతో పాటు జీవితంలో రాణించాలి

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్

**తిర్యాని ,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలతో పాటు జీవితంలో రాణించాలి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకొని కే బి



చౌక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమానికి ఆయనతోపాటు తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆదివారం గెలిచిన విజేతలకు బహుమతులు ప్రచారం చేశారు. ఈ టోర్నమెంట్లో చింతపల్లి డేగ క్రికెట్ టీం మొదటి స్థానాన్ని సాధించగా, కే బీచ్ చౌక్ ద్వితీయ స్థానాన్ని సాధించాయి అనంతరం ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా క్రీడలో చదువులతో పాటు ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ మండలానికి చెందిన యువకులపై తనకు ఎంతో నమ్మకం ఉందని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఇటు జీవితంలో అటు క్రీడల్లో రాణించి గొప్ప స్థాయిలో ఉండాలని సూచించారు. మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయుటకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు.అదే విధంగా జిమ్ము ఏర్పాటుకు కావలసిన పరికరాల సమకూర్చడంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అంతకుముందు ఈ టోర్నమెంట్ లో భాగంగా ఫైనల్ మ్యాచ్ ను మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, మండల నాయకులు వెంకటేశం గౌడ్, ఆత్రం సక్కు యూత్ ఫోర్సు అధ్యక్షులు ఆత్రం వినోద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దే విజయ్, చిన్నయ్య మేనేజ్మెంట్ మడావి రాజేష్, పడాల రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### భావితరాలకు

## అంబేద్కర్ చరిత్ర తెలియాలి

### - సిర్పూర్ ఎమ్మెల్యే, పాల్వాయి హరీష్ బాబు

**నస్పూర్, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:**

భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలియాలని,అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా, ఆదివారం నస్పూర్‌లోని సీసీసీ కార్నర్ వద్ద




జరిగిన కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మంచిర్యాల జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్‌ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని,అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా,ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, అంతేకాకుండా తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని, అంబేద్కర్ సతీమణికి బిల్లులు పింపిన, నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్, ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన,అంబేద్కర్‌కు ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తుందని అన్నారు. దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును, రాష్ట్రపతి చేసింది బిజెపి ప్రభుత్వమేనని, అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్‌కు, భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు,27 మంది ఓబీసీలకు,8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్‌లో చోటు కల్పించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, కొయ్యల ఎమాజీ, పెద్దపల్లి పురుషోత్తం, కటుకూరి సతీష్ కుమార్, శ్రీదేవి, కోడి రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, బియ్యాల సతీష్ రావు, మున్నరాజ సిసోడియా, బత్తుల సమ్మయ్య, సత్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుని మృతి మిస్టరీని చేదించిన పోలీసులు

### - మృతుని తండ్రితో పాటు మరొకరు జైలు పాలు

**సిర్పూర్ (టి) ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్:**

ప్రమాదవశాత్తు జరిగిన కరెంట్ షాక్‌లో మృతి చెందిన కొడుకును, తండ్రి ప్రేమ మరిచి తను తప్పించుకోవాలని చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో జైలు పాలైన సంఘటన సిర్పూర్ (టీ) మండలంలోని టోంకిని లో చోటు చేసుకుంది. కౌటల సీఐ ముత్యం రమేష్ ఆదివారం సిర్పూర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, టోంకిని గ్రామానికి చెందిన చౌదరి జితేందర్ పంట చేనులో అక్రమంగా ఏర్పాటుచేసిన కరెంటు తీగలకు ప్రమాదవశాత్తు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, కొడుకు మృతి చెందిన సమాచారం బయటకు తెలియజేయకుండా కేసును పక్కదోవ పట్టించడానికి మృతుడి తండ్రి చౌదరి చిరంజీవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టి డాక్టర్ల నివేదిక ఆధారంగా మృతుడి తండ్రి చిరంజీవి ,చౌదరి చెలిరాం ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ తరలించారు, కరెంట్ షాక్‌తో మృతి చెందిన సొంత కుమారుడని కనికరించకుండా కేసులు పక్కదో పట్టించడానికి సమీపంలోని పెనుగంగలో పడవేసి ఏమి తెలియని వాడిలా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి తప్పించుకోవాలని



ప్రయత్నించగా పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు, పంట చేనులో అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ముత్యం రమేష్ , సిర్పూర్ ఎస్ఐ కమలాకర్ హెచ్చరించారు. కేసులను పక్కతో పట్టించాలని ప్రయత్నించే వారిపై కఠిన చర్యలతో పాటు జైలు పాలు అవతారని పేర్కొన్నారు.

# రక్తదానంతో

## మానవత్వం చాటిన యువత

## - సేవా కార్యక్రమాలకు శ్రీకారం

## చుట్టిన బుద్ధ విహార్

**వాంకిడి, ఏప్రిల్ 13:సూర్య మేజర్ న్యూస్:**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ చిత్తరంజన్ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “సాటి మానవుల ప్రాణాలను కాపాడే పవిత్ర దాతృత్వానికి యువత ముందుకు రావాలి. రక్తదానం ఒక గొప్ప సేవా , విద్యను సాధించుకుంటూ సమాజానికి తోడుగా నిలవడం యువత లక్ష్యంగా పెట్టుకోవాలి” అని అన్నారు. సేవా కార్యక్రమాలు యువతను వ్యక్తిత్వ వికాసానికి దారితీస్తాయని పేర్కొన్నారు. శిబిరాన్ని ప్రారంభించేందుకు వచ్చిన చిత్తరంజన్ దాస్‌కు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షుడు జయరాం, అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం స్థానిక సీఐ సత్యనారాయణ, రక్తనిధి డాక్టర్ అజ్మద్, సంఘం నాయకులు కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 22 మంది యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. “ఎండలు ఎంతగానైనా మానవత్వం పై ప్రభావం చూపలేదని, మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతం కావడం ఆనందదాయకం” అని డాక్టర్ అజ్మద్ తెలిపారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం దసరా, అంబేద్కర్ జయంతి సందర్భంగా రెండుసార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదనపు ఎస్పీతో పాటు హాజరైన అధికారులు, సిబ్బందికి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో దుర్గం సునీల్ కుమార్, హంసరాజ్, రాజేంద్రప్రసాద్, దుర్గం సందీప్, దుర్గం ప్రశాంత్, ప్రతాప్, విజయ్, శ్యామ్ రావు దొండు జి, రోషన్, అరుణ్, దుర్గం చింటూ, శివాజీ, విట్టల్, బల్వంత్ తదితరులు పాల్గొన్నారు.

---

## బొగ్గు ఉత్పత్తికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

**జైపూర్ ఏప్రిల్ 13 (సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలం పరిధిలోని ఇందారం ఉపరితల బొగ్గు ఉత్పత్తికి భంగం కలగకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్ కె వెంకటేశ్వర్లు గని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఐ కే ఓ సి నీ సందర్శించి , గని క్వారీలోని వ్యూ పాయింట్ నుండి పని ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి తమకు నిర్దేశించిన విధులను నిర్వహించాలని సూచించారు. రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని సంపు ఏరియాలో ఉన్న బొగ్గు నిల్వలను ఉత్ప త్తికి భంగం కలగకుండా వీలైనంత తొందరగా ఉత్పత్తి చేసి, రవాణా చేయాలని తదనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. గనిలోని వరాహ కాంట్రాక్ట్ కంపెనీకి బొగ్గు ఉత్పత్తి పై వివిధ సలహాలు సూచనలు చేశారు. వారు తీయవలసిన రోజు వారి ఓబి ఉత్పత్తి యొక్క నిర్దేశిత లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి,గని మేనేజర్ రవి కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామ కృష్ణ రావు, రక్షణా అధికారి సతీష్ , వరాహ కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాగజ్‌నగర్‌లో ఆదివారం జిల్లా కార్యదర్శి యం. రాజకమలాకర్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘం టిఎస్‌యుటిఫ్ అని, హక్కులు, బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా, ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, మతాలు, కులాల అంతరాలను అధిగమించి, ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం అనే చారిత్రక ఆవశ్యకతతో ఆవిర్భవించి, మహనీయుల త్యాగాల వారసత్వంలో ప్రభుత్వ విద్య అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ, ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, ఐక్య ఉద్యమాలకు చిరునామాగా నిలిచిన సంఘం టిఎస్‌యుటిఎఫ్ అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యం రాజకమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ మరియు ఉపాధ్యాయుల సంక్షేమం ధ్యేయంగా ఏర్పడిన టిఎస్‌యుటిఎఫ్ అని, చదువులో అంతరాలు పోవాలంటే ప్రభుత్వ బడుల ద్వారానే సాధ్యమని, అందుకోసం ప్రభుత్వ బడుల అభివృద్ధికై ప్రతి ఒక్కరం కృషీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ ప్రీతి, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు వాసకె సాయికుమార్, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు బాజీఖాన్, శిరీష, సురేష్, జహీర్, విజయ్, రాజశేఖర్, ప్రవళిక, రష్మిక, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ యువ నాయకులు గంపల వీరస్వామి తండ్రి కీ.శే గంపల రాజనర్సు పేరు మీదగా చలివేంద్రనీ రామకృష్ణపూర్ పట్టణంలోనీ స్థానిక రామాలయం చౌరస్తా ఆదివారం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు గాండ్ల సమ్మయ్య లు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన గంపల వీరస్వామి కుటుంబ సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మహంకాళి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**పెంబి, ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్:**

చేసిన అప్పులు ఎలా తీర్చాలని,జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకొని మరణించిన ఘటన పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలని రాజురా గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖానాపూర్ మండలం రాజురా గ్రామానికి చెందిన కొంద్ర సత్య నారాయణ (39) గత కొద్ది రోజులుగా చేసిన అప్పులు ఎలా తీర్చాలని బాధ పడుతున్నాడని ఇదే క్రమంలో మృతుడి భార్య తన ఇద్దరు పిల్లలు (కుమారులను ) తీసుకొని తన తల్లి గారింటికి వెళ్లగా మృతుడు సత్య నారాయణ ఒక్కడే ఇంట్లో ఉంటున్నాడు. మనస్తపానికి గురై శనివారం రాత్రి ఇంట్లోకి వెళ్లి అక్కడే ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకొని మరణించినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మృతుడి ఇంటికి వెళ్లి చూడగా ఉరి వేసుకొని మరణించి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. హనుమండ్లు తెలిపారు.

## బిల్డింగు గోడ కూలి బైకు, సైకిల్ ధ్వంసం.

## - తప్పిన పెను ప్రమాదం

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ పట్టణంలోని మెయిన్ మార్కెట్ లో నూతనంగా నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ గోడ ఆదివారం కూలడంతో ద్విచక్ర



వాహనం, సైకిల్ ధ్వంసం అయ్యింది. పెను ప్రమాదం, ప్రాణ నష్టం తప్పిందనుకుంటున్న స్థానికులు. . ప్రమాద సమయంలో కింద ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రాణ నష్టం. కొద్ది రోజుల క్రితం ఇదే భవన నిర్మాణ సమయంలో ఇలాగే ఒక్క వరసతో ఇటుకలు పేర్చి గోడ కడుతున్న సమయంలో గోడ కూలి నట్టు సమాచారం? తిరిగి ఈరోజు అదే తరహాలో ఒక్క వరస ఇటుకతో పై అంతస్తులో గోడ కడుతున్న సమయంలో గోడకూలి కింద ఉన్న మోటార్ సైకిల్, సైకిల్ ధ్వంసమయ్యాయి. ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ బహుళ అంతస్తుల భవనం కడుతున్న యజమాని తగిన సూచనలు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందనీ దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

**దస్తురాబాద్,ఏప్రిల్ 13 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రములో ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు మండల అధికారులు వివిధ పార్టీల నాయకులు అన్ని సంఘాల నాయకులు ప్రజాస్వామికవాదులు అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మునేసుల శైలేందర్ కోరారు.

## అందరికీ ధన్యవాదములు తెలిపిన హిందూ జాగరన్ మంచ్.

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ పట్టణంలోని పాత హనుమాన్ ఆలయంలో హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శివ గౌడ్ మాట్లాడారు. నిన్న హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ శోభాయాత్ర ఘనవిజయం సాధించడం పై వారు ఆనందం వ్యక్తం చేశారు. శోభాయాత్ర విజయవంతం చేయడానికి సహకరించిన జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఎస్పీఎం, ముఖ్యంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, హిందూ జాగరణ్ మంచ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ్ మంచ్ సభ్యులు పాల్గొన్నారు.

## ‘ఐ లవ్ సింగరేణి’ ‘ఐ లవ్ మందమర్రి’ లోగో ఏర్పాటు

## - నిర్మాణ పనులను ప్రారంభించిన జిఎం దేవేందం

**మందమర్రి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణ సుందరికరణలో భాగంగా సందర్శకులను, పిల్లా పెద్దా అందరినీ ఆకర్షించే విధంగా సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ‘ఐ లవ్ సింగరేణి’ ‘ఐ లవ్ మందమర్రి’ ఆకారం గల లోగో నిర్మాణ పనులకు మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ ప్రారంభించారు. ఏరియాలోని సింగరేణి పార్క్ సమీపంలో కార్మిక సంఘాల నాయకులు, అధికారులతో కలిసి శుక్రవారం నిర్మాణ పనులను జిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పుర ప్రజలను, సింగరేణి కార్మికులను ఉత్తేజపరిచేందుకు, పిల్లా పెద్దలకు ఆహ్లాదకరంగా ఉండేందుకు ‘ఐ లవ్ సింగరేణి’ ‘ఐ లవ్ మందమర్రి’ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణానికి వచ్చి పోయే వారికి, పట్టణ ప్రజలకు విశ్రాంతి తీసుకునే విధంగా నాయకుల కోరిక మేరకు ఉద్యానవనం ఏర్పాటు చేయాలని సంకల్పించామని, పట్టణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ నుండి నా వంతుగా కృషి చేస్తానని, అభివృద్ధి విషయంలో సంస్థ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు సింగరేణి అధికారులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ కు ఎంపికైన లతాశ్రీ పాఠశాల విద్యార్థులు

### - సన్మానించి జ్ఞాపికలు అందజేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని లతాశ్రీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నవోదయ సైనిక్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు గుర్రం ఆకాశ్ పటేల్, బానోతు రితిక రాజ్‌లు రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ కు ఎంపికయ్యారు. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ భారతదేశంలో కేవలం ఐదు ప్రదేశాలైన హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, బెంగుళూరు,బెల్గాం, రాజస్థాన్ లోని దోల్పూర్ అజ్మీర్ లో మాత్రమే ఉన్నాయి. 1925లో కింగ్ జార్జ్ రాయల్ ఇండియన్ మిలిటరీ స్కూల్ పేరుతో స్థాపించబడి 1966లో మిలిటరీ స్కూల్స్ ఆ తర్వాత 2007లో రాష్ట్రీయ మిలటరీ స్కూల్‌గా పేరు మార్చుకుని రూపాంతరం చెందిన ప్రఖ్యాత పాఠశాలలో సాధారణ పౌరుల పిల్లలకు కేటాయించిన 30 శాతం సివిలియన్ విభాగంలో గుర్రం ఆకాశ్ పటేల్, బానోతు రితిక రాజ్ లు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ లతాశ్రీ లకు జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ లో అర్హత సాధించడానికి నిరంతరం కష్టపడి చదివి మంచిర్యాల జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా మారుమోగేలా చేశారని పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

